# ఎంజీఐటీలో జాతీయ విద్యా దినోత్సవ ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**నార్సింగ్, నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాల్లో సోమవారం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల లిటరరీ క్లబ్ విద్యార్థులు కళాశాల్లో జాతీయ విద్యా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జయశంకర్, అధ్యాపకులు డాక్టర్ రవిచంద్ర, ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ఎన్. రెడ్డి, డాక్టర్ సీ.ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Tue, 12 November 2019
https://epaper.andhrajyothy.com/c/45637121

# విద్యతోనే వివేకవంత జీవితం

## బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి కృష్ణసాగర్‌రావు




మాట్లాడుతున్న కృష్ణసాగర్‌రావు




ఎంజీఐటీలో విద్యార్థుల ర్యాలీ

**మణికొండ:** విద్యతోనే ప్రతి ఒక్కరు వివేకం పొంది ఉన్నతమైన జీవితాన్ని పొందే అవకాశం ఉంటుందని, విద్యను ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రభుత్వాలతో పాటు విద్యావంతులు కృషి చేయాలని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి కృష్ణసాగర్‌రావు అన్నారు. సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని గండిపేటలోని ఎంజీఐటీ కళాశాలలో లిటరీక్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅథితిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యతో సంక్రమించిన జ్ఞానాన్ని , ప్రశ్నతత్వం ద్వారా క్రియాశీలతతో దేశాభివృద్ధి, ప్రజాశ్రేయస్సుకు పాటుపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలోని నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా చేసినపుడే దేశ ప్రగతి వేగవంతంగా అవుతుందన్నారు. ఆదిశగా కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయశంకర్, అధ్యాపకులు డాక్టర్ రవిచంద్ర, ప్రొఫెసర్ ఎంఎస్ఎన్ రెడ్డి, డాక్టర్ సి.ఎస్ శ్రీనివాస్, కేవీ రమణలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు.

సాక్షి Tue, 12 November 2019
https://epaper.sakshi.com/c/45636906